# నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మెదక్

శుక్రవారం 20 అక్టోబర్ 2023
FRIDAY, OCTOBER 20, 2023 | MEDAK | పేజీలు PAGES : 12




మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న ఇబ్రహీంపూర్‌కు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు

## బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

- అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై చేరుతున్న బీజేపీ, కాంగ్రెస్ నాయకులు
- గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించిన ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

8



చిన్నశంకరంపేట మండలం వైస్ ఎంపీపీతోపాటు కాంగ్రెస్ నాయకులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

# కాంగ్రెస్ ఖాళీ..!

- మైనంపల్లి రాకతో మెదక్ నియోజకవర్గంలో ఖాళీఅవుతున్న కాంగ్రెస్
- క్యాడర్ అంతా బీఆర్ఎస్‌లో చేరిక
- కాంగ్రెస్‌లో కొనసాగుతున్న రాజీనామాల పర్వం
- చిన్నశంకరంపేట వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్ బీఆర్ఎస్‌లో చేరిక
- కండువాకప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి
- ఇప్పటికే కాంగ్రెస్ పార్టీకి గుడ్‌బై చెప్పి కారుఎక్కిన నలుగురు ఎంపీటీసీలు
- బీఆర్ఎస్‌లో చేరిన హవేళీఘన్‌పూర్ మండలం జక్కన్నపేట యువత

**మైనంపల్లి దెబ్బతో మెదక్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఖాళీ అవుతోంది.** కాంగ్రెస్ పార్టీలోని క్యాడర్ అంతా బీఆర్ఎస్ గూటికి చేరుతున్నది. చిన్నశంకరంపేట మండలానికి చెందిన నలుగురు ఎంపీటీసీలు, మండల అధ్యక్షుడు పోతరాజు రమణ కారు ఎక్కారు. తాజాగా గురువారం వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి సమక్షంలో గులాబీ గూటికి చేరారు. వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌లో చేరుతున్న వారికి తప్పకుండా న్యాయం జరుగుతుందన్నారు. పదేండ్ల క్రితం ఎమ్మెల్యేగా కొనసాగిన మైనంపల్లి మెదక్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి శూన్యమని అన్నారు. అనంతరం జక్కన్నపేట ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామంలోని యువత పెద్దఎత్తున బీఆర్ఎస్‌లో చేరారు.

- మెదక్, అక్టోబర్ 19 (నమస్తే తెలంగాణ)

3

## తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలు గొప్పవి

- స్వీప్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ సంబురాలు
- పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణలో ఉంది
- ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా

3

**పువ్వులను పూజించే గొప్ప** సంస్కృతి తెలంగాణలో ఉందని మెదక్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గురువారం సమీకృత కలెక్టరేట్‌లో స్వీప్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణలో సంస్కృతీ సంప్రదాయాలకు అద్దంపట్టేలా బతుకమ్మ సంబురాలు జరుపుకోవడం గొప్ప విశేషమన్నారు. అనంతరం ఎస్పీ రోహిణి ప్రియదర్శిని మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

-మెదక్, అక్టోబర్ 19 (నమస్తే తెలంగాణ)



మహిళలతో కలిసి బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, అదనపు కలెక్టర్లు రమేశ్, వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ అధికారులు

## వందశాతం ఓటింగ్ లక్ష్యంతో పనిచేయాలి

- ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం, వీవీ ప్యాండ్లపై అవగాహన
- ఓటరు నమోదుకు ఈనెల 31వరకు అవకాశం
- మెదక్ ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా

2

**వందశాతం ఓటింగ్ లక్ష్యంతో** పనిచేయాలని మెదక్ ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. గురువారం మెదక్ మండలంలోని రాజ్‌పల్లిలో ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఓటు వేయడానికి ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఓటరు నమోదుకు ఈనెల 31వరకు అవకాశం ఉందని తెలిపారు. కేంద్రఎన్నికల సంఘం సూచనల మేరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం, వీవీ ప్యాండ్లపై అవగాహన కల్పించడానికి సంచార ప్రదర్శన వాహనం మెదక్ జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో తిప్పుతున్నట్లు తెలిపారు. 'నేను కచ్చితంగా ఓటు వేస్తాను' అనే నినాదంతో ప్రజలందరూ ఓటింగ్‌లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

-మెదక్ రూరల్ అక్టోబర్ 19



రాజ్‌పల్లిలో మాట్లాడుతున్న ఎన్నికల అధికారి కలెక్టర్ రాజర్షి షా

## పౌరుల చేతిలో బ్రహ్మాస్త్రం

- కేంద్ర ఎన్నికల సంఘం రూపొందించిన సీ విజిల్ యాప్
- ఆధునీకరణతో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్‌తో అనుసంధానం
- ఎన్నికల్లో జరిగే అక్రమాలు, కోడ్ ఉల్లంఘనలపై ఫిర్యాదు
- 10 నిమిషాల్లో ఘటనా స్థలానికి చేరుకుని విచారణ

సెంటర్ స్ప్రెడ్‌లో..

